# 19, 20 వార్డుల్లో 'నడుస్తూ చెత్త వేరుచేద్దాం'

సిద్దిపేట, జూన్ 30 : నడక ఆరోగ్యానికి మేలు చేస్తుందని, నడుస్తూ చెత్త సేకరించి వేరు చేద్దామని మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19, 20 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి 'నడుస్తూ చెత్త వేరు చేద్దాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో కలియ తిరుగుతూ చెత్తను సేకరించారు.



సిద్దిపేట పట్టణంలోని వార్డుల్లో సేకరించిన చెత్తను చూపుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వార్డులోని ప్రజలకు చెత్త ఆరుబయట పడేయడంతో కలిగే అనర్థాల గురించి వివరిస్తూ చెత్త సేకరణ వాహనాలకే అందించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


## బయట చెత్త వేస్తే జరిమానా

సిద్దిపేట కమాన్, జూన్ 30 : స్వచ్ఛ సిద్దిపేటకు అందరూ సహకరించాలని, ఎవరూ కూడా చెత్తను ఆరుబయట వేయవద్దని కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ సూచించారు. 16వ వార్డులో చెత్తను ఆరుబయట వేసినందున వారికి జరిమానా వేసిన రసీదును అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, ఖాళీ ప్రదేశాలు, రోడ్డు ఇరువైపులా చెత్తను వేయవద్దన్నారు. వార్డు జవాన్ మేరుగు మల్లేశం, మధు పాల్గొన్నారు.



16వ వార్డులో జరిమానా రసీదు అందిస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున్, మున్సిపల్ సిబ్బంది

# 37వ వార్డు బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా మధు



నియామక పత్రాన్ని అందుకుంటున్న మధు

సిద్దిపేట టౌన్, జూన్ 30 : బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే బీఆర్‌ఎస్ వైపే అందరూ నిలవాలని 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ పిలుపునిచ్చారు. వార్డు కమిటీలు, విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా శుక్రవారం కౌన్సిలర్ అధ్యక్షతన, బీఆర్‌ఎస్వీ పట్టణ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్వీ నూతన కమిటీని వేశారు. 37వ వార్డు బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగామధును నియమించారు. రాజు, రాములు, నరేశ్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం

సిద్దిపేట రూరల్, జూన్ 30 : సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామం లో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మం త్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం రూ.60 లక్షలతో సీసీ రోడ్డు పనులను బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులకు నిధు లు మంజూరు చేసిన మంత్రికి సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీహరిగౌడ్, సర్పంచ్ పల్లె నరేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ గ్రామ నాయకులు, పుల్లూరు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సీసీ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

# యాదవ యువత జిల్లా అధ్యక్షుడిగా రాముయాదవ్



నియామకపత్రం అందుకుంటున్న రాముయాదవ్

సిద్దిపేట కమాన్, జూన్ 30 : అఖిల భారత యాదవ యువత మహాసభ జిల్లా అధ్యక్షుడిగా సిద్దిపేట పట్టణానికి చెందిన బొల్లు రాముయాదవ్ నియమితులయ్యారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబూరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరియాదవ్ సమక్షంలో రాష్ట్ర యువత అధ్యక్షుడు ఐలబోయిన రమేశ్ యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు గండి మల్లేశ్ యాదవ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలు

సిద్దిపేట టౌన్, జూన్ 30 : సిద్దిపేట సాయివిద్యానగర్ కాలనీలోని షిర్డీ సాయి బాబా ఆలయంలో ఈ నెల 3వ తేదీన ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నామని దేవాలయ సేవా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణమూర్తి, అధ్యక్షుడు శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజు క్షీరాభిషేకం, పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతం, భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ లేపాక్షి హెల్త్ కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 18K, ఏజెంట్ కమీషన్ 6K, Ph: 9640400073.
NT-307982-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





